ప్రజాశక్తి
శనివారం 13 సెప్టెంబర్ 2025
5
అల్లూరి సీతారామరాజు



15 నుంచి పశువైద్యశిబిరాలు

ప్రజాశక్తి -అనంతగిరి: మూగజీవులకు వ్యాపించే గాలికుంటు, డెక్కజడుపు వ్యాధి నివారణకు ముందస్తు చర్యలలో భాగంగా ఈనెల 15వ తేది నుండి అక్టోబర్ నెల 15 తేది వరకు మండలం లోని వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని కాశీపట్నం పశువైద్య శాఖ అధికారి డాక్టర్ సాగరి. గణేశ్వరరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఉన్న 24 పంచాయతీ పరిదిలో నాలుగు నెలలు పైబడిన 22 వేలు పశువులు, 500 గేదె జాతులకు వ్యాధి నిరోధక టీకాలు వేయడానికి కార్యాచరణ రూపొందించామన్నారు.పశువులకు ఆకలి తగ్గి నీరసించి పాల ఉత్పత్తి తగ్గుతూ తద్వారా రైతుకు ఆర్థికంగా నష్టం చేకూరుతుందన్నారు. గాలికుంటు వ్యాధిని పూర్తిగా నివారించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలతో ఏటా రెండు పర్యాయాలు టీకాలు వేసే కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు.

బెర్రీ బోరర్ తెగులు నివారణ చర్యలు చేపట్టండి

-ఎపి రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.సూర్యనారాయణ

ప్రజాశక్తి - అరకులోయ : కాఫీ తోటలకు సోకిన బెర్రీ బోరర్ తెగులు నివారణకు యుద్ధ ప్రాతిపదికన ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మర్రాపు సూర్యనారాయణ డిమాండ్ చేశారు. అల్లూరి జిల్లా అరకువేలి మండలం చినలబుడు పంచాయతీ పకనకుడి గ్రామంలో బెర్రీ బోరర్ కీటకం సోకిన కాఫీ తోటలను ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రతినిధి బృందం, కాఫీ రైతు సంఘం, ఆదివాసీ గిరిజన సంఘం ప్రతినిధి బృందాలు శుక్రవారం పరిశీలించాయి. కాఫీ రైతులతో సంఘాల నాయకులు మాట్లాడారు. గిరిజన రైతులు ఏ విధంగా నష్టపోతున్నారో కళ్లారా చూశారు. ప్రభుత్వ చర్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అరకు ఆర్గానిక్ కాఫీకి సోకిన బెర్రీ బోరర్ కీటక తెగులు నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే రాష్ట్ర నలుమూలల నుండి అధికార యంత్రాంగాన్ని తీసుకొచ్చి నివారణ చర్యల్లో భాగం చేయాలని డిమాండ్ చేశారు. గత నెల 28న 80 ఎకరాల్లో బెర్రీ బోరర్ కీటక తెగులు సోకితే ప్రస్తుతం సుమారు 3000 ఎకరాల్లో సోకినట్లు ప్రభుత్వాధికారులు చెబుతున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నివారణ చర్యలు చేపట్టడంలో పూర్తిగా విఫలమయ్యాయని తెలిపారు. తక్షణమే నివారణకు పిచికారీ మందులు పంపిణీ చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం, కాఫీ బోర్డు ఎకరానికి కేవలం రూ.5 వేలు మాత్రమే చెల్లిస్తామంటున్నాయని, తక్షణమే నష్ట పరిహారాన్ని రూ.50 వేలకు పెంచాలని, కిలో కాఫీ పచ్చి కాయలకు రూ.200 ఇవ్వాలని డిమాండ్ చేశారు. బెర్రీ బోరర్ కీటకం ఎక్కడి నుంచి, ఎవరి వల్ల వచ్చిందో సమగ్ర విచారణ జరిపి బహిర్గతం చేయాలన్నారు. ప్రైవేట్ బడా కంపెనీలైన నాంది, టాటా, టెక్నో విచ్చలవిడిగా కాఫీ రైతులకు మొక్కలు, సంచిలు పంపిణీ చేస్తున్నాయని, వాటి వల్ల కీటకం సోకి ఉంటుందని రైతులు అనుమానం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. కాఫీ తోటలను పరిశీలించిన వారిలో ఎపి రైతు సంఘం రాష్ట్ర నాయకులు కర్రి అప్పారావు, రాంబాబు, కృష్ణమూర్తి, సురేష్, కాఫీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గెమ్మెలి చినబాబు, రాష్ట్ర అధ్యక్షులు పాలికి లక్కు, ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్, కె.రామారావు, గురుమూర్తి, ప్రతాప్,రాజు, నాని, బాబు, బాబూరావు, మధు, రంజిత్, అనిల్, హరి పాల్గొన్నారు.



బెర్రీ బోరర్ తెగులు సోకిన కాఫీ తోటను పరిశీలిస్తున్న నాయకులు

ఎర్రవరంలో హైడ్రో పవర్ ప్రాజెక్టు వద్దు

- ఆదివాసీల వినూత్న నిరసన



నిరసన తెలుపుతున్న ఆదివాసీలు

ప్రజాశక్తి - చింతపల్లి అల్లూరి జిల్లాలోని ఎర్రవరం వద్ద హైడ్రో పవర్ ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ ఆదివాసీలు శుక్రవారం చింతపల్లి మండలంలోని గొందిపాకాల పంచాయతీ సమగిరి గ్రామంలో సంప్రదాయ ఆయుధాలతో నిరసన తెలిపారు. అర్ధనగ్న ప్రదర్శన చేస్తూ ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా పెద్దపెట్టున నినదించారు. ఈ సందర్భంగా ఎర్రవరం హైడ్రో పవర్ ప్రాజెక్టు వ్యతిరేక పోరాట కమిటీ కన్వీనర్, ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్ మాట్లాడుతూ ప్రభుత్వం రహస్య సర్వేలతో ఈ ప్రాజెక్టు పనులను ముందుకు తీసుకెళ్తోందన్నారు. 459 పేజీల ఫైనల్ ఫీజిబిలిటీ రిపోర్టును సిద్ధం చేసి, లైన్ క్లియర్ చేసేసిందని తెలిపారు. గిరిజన చట్టాలను, హక్కులను తుంగలో తొక్కుతూ ఈ ప్రాజెక్టు కోసం జిఒ 51ని జారీ చేసిందన్నారు. అనంతగిరి, అరకువేలి, హుకుంపేట, చింతపల్లి, కొయ్యూరు సరిహద్దు ఎర్రవరం ప్రాంతాల్లో నవయుగ, అదానీ, షిరిడీ సాయి ఎలక్ట్రికల్ లిమిటెడ్ వంటి కంపెనీలకు ఈ ప్రాజెక్టులను అప్పగించి గిరిజనుల జీవితాలను జల సమాధి చేయాలని చూస్తున్నారన్నారు. ఐదు గిరిజన మండలాల్లోని 14 పంచాయతీలు, 180 గ్రామాల్లో 60 వేల మంది గిరిజనులు నిర్వాసితులయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. గిరిజన ప్రజల భూములు, బతుకుల జోలికొస్తే చూస్తూ ఊరుకోబోమన్నారు. కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాంగి ధనుంజయ్, పోరాట కమిటీ కో-కన్వీనర్ గూడెపు రాజు, మాజీ సర్పంచ్ పొట్టుకూరి బెన్నస్వామి, సింగరి సత్తిబాబు, సెగ్గే సోమరాజు, చెరెకి వెంకటేశ్వర్లు, వార్డు మెంబర్ గెమ్మెలి బాలన్న, ఎస్.సుబ్బారావు, వంతల మంగరాజు, పాంగి చిన్నారావు పాల్గొన్నారు.

15న మహా ధర్నాను విజయవంతం చేయండి

హుకుంపేట : మండలంలోని బూర్జ పంచాయతీ మజి వలసల హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణానికి వ్యతిరేకిస్తూ ఈనెల 15న మండల కేంద్రం లో హైడ్రో పవర్ ప్రాజెక్టు వ్యతిరేక పోరాట కమిటీ, ఆదివాసీ గిరిజన సంఘం అధ్వర్యంలో నిర్వహిస్తున్న మహా ధర్నాను విజయవంతం చేయాలని , గోడపత్రికలను పోరాట కమిటీ నాయకులూ విడుదల చేశారు.ఈ సందర్భంగా పోరాట కమిటీ కో-కన్వీనర్,ఆదివాసీ గిరిజన సంఘం మండల కార్యదర్శి టి క్రిష్ణారావు, కన్వీనర్ ఎం.సురేష్ కుమార్ మాట్లాడుతూ మండలానికి చెందిన బుర్జ పంచాయితీ మజ్జివలస పరిధిలోనీ చిట్టంవలస, కుసుమ వలస గ్రామాల్లో, ప్రభుత్వం ఏకపక్షంగా హైడ్రో పవర్ పంపుడు ప్రాజెక్టు నిర్మాణానికి పునుకొంటున్నారాన్నరు. ఈ కార్యక్రమనికి ఎంపీటీసీ మజ్జి హరిబాబు, పోరాట కమిటీ నాయకులు మజ్జి క్రిష్ణ కుమార్,సాలేపి కామరాజు,సిరగం లవకుశ,చొంపి బట్టన్న, పోజారి బుద్దు పాల్గొన్నారు.

గెడ్డలో మృతదేహం లభ్యం

ప్రజాశక్తి- అనంతగిరి: మండలంలోని ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షలకు గెడ్డలు, వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. చిట్టలగరువు గెడ్డలో గిరిజనుడు మృతదేహం లభ్యం అయ్యింది. మండలంలోని గుమ్మ పంచాయతీ పరిధి చిట్టలగరువు గెడ్డలో అదే పంచాయతీ వంజెలవలస గ్రామానికి చెందిన బిడ్డ. దేముడు గురువారం సాయంత్రం గల్లంతు కాగా శుక్రవారం ఉదయం మృతదేహం లభ్యమైందని కుటుంబ సభ్యులు తెలిపారు. చిట్టలగరువు గెడ్డ దాటుతున్న క్రమంలో ఇద్దరు కూడా గల్లంతయ్యారు. కొంత దూరం వెళ్లేసరికి బైరాగి చెట్టు కొమ్మని పట్టుకొని బయటపడ్డాడు. దేముడు గెడ్డలోకి చిక్కుకొని కొట్టుకు పోయాడు. కుటుంబ సభ్యులు హుటాహుటిన సంఘటన స్థలంలో చేరి గెడ్డ వెంబడి గాలించినప్పటికీ ఆచూకీ లభ్యం కాలేదు. శుక్రవారం తెల్లవారుజామున కొంత దూరంలో మృతదేహం ఉన్నట్లు గ్రామస్తులు గుర్తించారు. దీనిపై స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు.పోస్టు మార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు.



హాట్ ఎయిర్ బెలూన్ డిజిటల్ పోస్టర్ ను ఆవిష్కరిస్తున్న పిఒ,

12 నుండి హాట్ ఎయిర్ బెలూన్

ప్రజాశక్తి-పాడేరు టౌన్: పర్యాటకులకు హాట్ ఎయిర్ బెలూన్ అందుబాటులోకి తీసుకు వస్తున్నామని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి తిరుమణి శ్రీ పూజ పేర్కొన్నారు. శుక్రవారం పిఒ ఛాంబర్ లో హాట్ ఎయిర్ బెలూన్ డిజిటల్ పోస్టర్ ను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పిఒ మాట్లాడుతూ మెగా ఈగల్ ఫ్లై సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 12వ తేదీ నుండి పర్యాటకులకు పద్మాపురం గార్డెన్ లో హాట్ ఎయిర్ బెలూన్ అందుబాటులోకి వస్తుందని చెప్పారు. హాట్ ఎయిర్ బెలూన్ లో పర్యాటకులు విహరించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఎ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం.వెంకటేశ్వరరావు, పరిపాలనాధికారి ఎం.హేమలత, ఈగల్ ఫ్లై సంస్థ అధినేత గట్ల సంతోష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీ గిరిజన మహిళా సంఘం ఎన్నిక

ప్రజాశక్తి-ముంచింగిపుట్టు: మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్యాణ మండపం వద్ద శుక్రవారం ఆదివాసి గిరిజన మహిళ సంఘం (ఐద్వా) ఎన్నికైంది. నూతన అధ్యక్షురాలుగా సీస విజయ, కార్యదర్శిగా సోనియా.ఈశ్వరి, కోశాధికారిగా కె.మీనాలను ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు వి.జయ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కార్యవర్గ సభ్యులుగా వి.రాధ, కె.దసుద లతో పాటుగా 10 మంది కమిటీ సభ్యులు ఎన్నికయ్యారు . ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు వి.జయ మాట్లాడుతూ మహిళల పై అనేక రకాలుగా ప్రతి రోజు దాడులు జరుగుతున్నాయన్నారు.నూతన కమిటీ ఆధ్వర్యంలో మహిళలను చైతన్యం చేస్తామన్నారు.ఆదివాసీ మహిళ సంఘం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు కౌసల్య,హైమవతి మాట్లాడుతూ గంజాయి, నాటు సారాకి వ్యతిరేకంగా మహిళలను చైతన్యం చేయాలని, మత్తుపానీయాలకు బానిసై వారి విలువైన ప్రాణాలు కోల్పోవడంతో పాటు కుటుంబం చిన్న భిన్నమై వీధిపాలవుతున్నాయని తెలిపారు. పిల్లలు అనాధలుగా దిక్కుతోచని స్థితిలో నిస్సహాయులుగా మారి చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతూ అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు.



ఎన్నికైన నూతన కార్యవర్గం సభ్యులు

పేపర్ బోయ్‌లకు సత్కారం

ప్రజాశక్తి-పాడేరు: వాసవి మాత వారోత్సవాలను పురస్కరించుకొని స్థానిక వాసవి క్లబ్ పాడేరు హిల్స్ వారు పట్టణంలో ప్రతిరోజు ఉదయాన్నే పాఠకులకు తెలుగు ఆంగ్ల దినపత్రికలను అందజేస్తున్న పేపర్ బాయ్ లను గురువారం ఘనంగా సత్కరించారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ కేసి గుప్తా జన్మదిన సందర్భంగా తాము ఈ కార్యక్రమాన్ని చేపట్టామని స్థానిక వాసవి క్లబ్ ప్రతినిధి శ్రీనాథ్ శ్రీను తెలిపారు. అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు. పట్టణం పరిసరాల్లో ఉదయాన్నే మంచులోనూ, వర్షాన్ని సైతం లెక్కచేయకుండా తమ విధి నిర్వహణలో క్రమం తప్పకుండా పాఠకులకు పత్రికల అందించడంలో పేపర్ బాయ్ లు చూపే చొరవ చాలా అభినందనీయమని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా పేపర్ బాయ్ లను సాలువతో సత్కరించి వారికి వాసవి క్లబ్ తరపున రైన్ కోట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు పుట్ట సంతోష్ కుమార్ పాల్గొన్నారు.



సత్కరిస్తున్న వాసవి క్లబ్ ప్రతినిధులు



మాట్లాడుతున్న సర్పంచ్

సచివాలయం వద్ద గ్రామసభ

ప్రజాశక్తి-ముంచింగిపుట్టు: మండలంలోని అత్యంత మారుమూల లక్ష్మీపురం పంచాయతీ సచివాలయ కేంద్రం వద్ద స్థానిక సిపిఎం సర్పంచ్ కొర్ర త్రినాధ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆదికర్మ యోగి గ్రామ సభను సచివాలయ సిబ్బంది సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొర్రా త్రినాధ్ మాట్లాడుతూ, లక్ష్మీపురం గ్రామపంచాయతీ పరిధిలోని అన్ని గ్రామాలలో సమస్యలు పరిష్కరమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని పంచాయతీ సెక్రటరీ, ఇంజనీరింగ్ అసిస్టెంట్, డి ఎ, వెల్ఫేర్ అసిస్టెంట్లను కోరారు.

గిరిజన ప్రాంత రహదారులపై నిర్లక్ష్యమెందుకు?

- ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు
- రోడ్డు పున:నిర్మాణం కోరుతు సిపిఎం రాస్తారోకో
- రోడ్డుపై వంటావార్పు



రహదారిపై నాట్లు వేస్తున్న లోతా రామారావు తదితరులు



రాస్తారోకో చేస్తున్న ఆందోళనకారులు

ప్రజాశక్తి-రాజవొమ్మంగి: మారుమూల ప్రాంతాలకు సైతం రహదారులు నిర్మిస్తున్నామని డప్పు కొట్టుకునే కూటమి ప్రభుత్వం రమణయ్యపేట - జె. అన్నవరం రహదారి ఎందుకు పునర్నిర్మించడం లేదని ఆదివాసీ గిరిజన సంఘ రాష్ట్ర అధ్యక్షుడు లోతా రామారావు ప్రశ్నించారు. దశాబ్ద కాలం పైబడి శిథిలావస్థకు చేరుకున్న ఏలేశ్వరం మండలం రమణయ్యపేట-జె.అన్నవరం ఆర్ అండ్‌బి రహదారి పునర్నిర్మించాలని కోరుతూ సిపిఎం అనుబంధ సంఘాలు శుక్రవారం భారీఎత్తున ఆందోళన నిర్వహించారు. అడ్డతీగల మండలం గుంటువానిపాలెం ఆర్‌అండ్‌బి రహదారిపై వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పెద్ద ఎత్తున గిరిజనులు12 గంటల పాటు రాస్తారోకో, వంటావార్పు, కోలాటం నిర్వహించారు. దీంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. ఈ సందర్భంగా లోతా రామారావు మాట్లాడుతూ రమణయ్యపేట-జె అన్నవరం రహదారిపై ప్రయాణించాలంటేనే గిరిజన ప్రజలు బెంబేలెత్తుతున్నారన్నారు. 20 నిమిషాల్లో ప్రయాణించవలసిన 12 కిలోమీటర్లు రోడ్డుపై వెళ్లాలంటే గంట సమయం పడుతోందన్నారు. వాహనాలు మరమ్మత్తులు గురికావడమే కాకుండా అనేక ప్రమాదాలు సంభవిస్తున్నాయని చికిత్స నిమిత్తం తరలించే అంబులెన్సులు సైతం మరమ్మత్తుల గురై అంబులెన్స్‌లోనే ప్రసవాలు జరగడమే కాక, పలువురు రోగులు ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు కూడా ఉన్నాయని గుర్తు చేశారు. రాజవొమ్మంగి, అడ్డతీగల, వై.రామవరం మండలాల గిరిజనులు చేపట్టిన ఆందోళనకు రమణయ్యపేట,తూర్పు లక్ష్మీపురం మర్రివీడు, జె.అన్నవరం గ్రామాల ప్రజలు కూడా స్వచ్ఛందంగా హాజరయ్యారు. రంపచోడవరం సిఐ నరసింహమూర్తి, అడ్డతీగల దుచ్చర్తి, గంగవరం ఎస్సైలు ఆందోళనకారులతో ఎన్నిమార్లు చర్చించిన రోడ్డు నిర్మాణాలకై లిఖితపూర్వక హామీ ఇచ్చేవరకు ఆందోళన నిర్మించేది లేదని భీష్మించుకు కూర్చున్నారు. ఎట్టకేలకు రంపచోడవరం డిఎస్‌పి సాయిప్రశాంత్ లోతారామారావుతో ఐటిడిఎ పిఒ స్మరణ్ రాజ్‌తో ఫోన్‌లో మాట్లాడించారు. అనంతరం లోతా రామారావు మాట్లాడుతూ ఈనెల 28లోగా ప్రస్తుత కాంట్రాక్టర్ నిర్మాణాలు మొదలు పెట్టాలని, లేనిపక్షంలో కాంట్రాక్టు రద్దు చేస్తామని పిఒ హెచ్చరించినట్లు తెలిపారు. 28 లోగా ప్రస్తుత కాంట్రాక్టర్ పనులు మొదలు పెట్టకపోతే కాంట్రాక్టర్ రద్దు చేసి వెంటనే కొత్త కాంట్రాక్టర్‌తో పనులు చేయిస్తామని పిఒ హామీ ఇచ్చారని తెలిపారు. అక్టోబర్ 9లోగా పనులు ప్రారంభించకపోతే ఆందోళన మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆదివాసీ జెఎసి నాయకులు వంతు బాలకృష్ణ, ఎస్. అచ్చారావు, కె.సూరిబాబు, ఎంపిపి గోను వెంకటలక్ష్మి, తంటికొండ, కిమ్మూరు సర్పంచులు సుబ్బలక్ష్మి, ప్రసాద్, మురళీకృష్ణ, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సీతారాం ఏచూరి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి



విఆర్‌పురం: నివాళులర్పిస్తున్న సోయం చిన్నబాబు తదితరులు



చింతూరు : నివాళులర్పిస్తున్న పల్లపు వెంకట్, శ్రీనివాసరావు తదితరులు

ప్రజాశక్తి-విఆర్‌పురం: సిపిఎం పూర్వ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ రాజ్యసభ సభ్యులు సీతారాం ఏచూరి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని సిపిఎం జిల్లా సభ్యులు సోయం చిన్నబాబు అన్నారు. మండలంలోని రేఖపల్లిలో బొప్పెన భీమయ్య భవనంలో శుక్రవారం సీతారాం ఏచూరి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటం వద్ద సిపిఎం మండల నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీతారాం ఏచూరి మన మధ్య లేకపోయినా ఆ ఒరవడిని మరింత పటిష్టంగా ముందుకు తీసుకువెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు పంకు సత్తిబాబు, పోడియం శ్రీరామమూర్తి, పూనం ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చింతూరు: సీతారాం ఏచూరి వర్ధంతి సందర్భంగా సిపిఎం మండల సీనియర్ నాయకులు ఎర్రంశెట్టి శ్రీనివాసరావు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ మండల కార్యదర్శి పల్లపు వెంకట్, జిల్లా కమిటీ సభ్యులు సీసం సురేష్, ఎర్రం శెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ సీతారాం ఏచూరి ప్రజల ఆస్తులను కార్పోరేట్ సంస్థలకు కట్టబెడుతున్న తీరును అప్పట్లోనే తీవ్రంగా వ్యతిరేకించారని గుర్తు చేశారు. ఆయన మృతి పార్టీకి, దేశానికి తీరని లోటని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కార్యచరణ రూపొందించాలని పార్టీ నిర్మాణానికి ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల నాయకులు పోడియం లక్ష్మణ్, కారం సుబ్బారావు, పాండు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

గంజాయి, నాటుసారాతో జీవితాలు నాశనం

ప్రజాశక్తి - కొయ్యూరు: గంజాయి, నాటుసారా క్రయ విక్రయాలకు దూరంగా ఉండాలని కొయ్యూరు సిఐ శ్రీనివాసరావు, ఎస్ఐ కిషోర్‌వర్మ హెచ్చరించారు. కొయ్యూరు మండలం చీడిపాలెంలో శుక్రవారం ఆయన గ్రామస్థులతో సమావేశం నిర్వహించారు. మత్తుపదార్థాల వినియోగం వల్ల జీవితాలు నాశనం అవుతాయన్నారు. ఎవరైనా గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామన్నారు.

వెబ్‌ల్యాండ్ ఓపెన్ కాక అవస్థలు

ప్రజాశక్తి -కొయ్యూరు: మీసేవ, సచివాలయంలో వెబ్‌సైట్ ఓపెన్ చేయగా మ్యూటేషన్, ఆధార్ సీడింగ్ సైట్‌లో కొయ్యురు, రాజేంద్రపాలెం, సురేంద్ర పాలెం, ఇతర అనేక గ్రామాలు దరఖాస్తులు చేయడానికి కనిపించడం లేదని పీసా కమిటీ నాయకుడు కాకర స్వామినాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ , జాయింట్ కలెక్టర్ , ఐటిడిఎ పిఒ చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయనతోపాటు రాజేంద్రపాలెం గ్రామస్తులు పాల్గొన్నారు.



పట్టాలు చూపుతున్న లబ్ధిదారులు



రైతులకు యూరియా అందిస్తున్న ఎఒ రత్నప్రభ

20 టన్నుల యూరియా పంపిణీ

ప్రజాశక్తి - చింతూరు: కల్లేరు రైతు సేవా కేంద్రంలో 20 టన్నులు యూరియా శుక్రవారం సర్పంచ్ సంకురమ్మ సమక్షంలో పంపిణీ జరిగింది. మరో రెండు మూడు రోజుల్లో చిడుమూరు రైతు సేవా కేంద్రాలకు యూరియా సరఫరా జరుగుతుందని వ్యవసాయాధికారి రత్నప్రభ తెలిపారు. నానో యూరియా ప్రైవేట్ షాపులలో అందుబాటులో ఉంది. నానో యూరియా కూడా వాడుకోవాలని రైతులకి సూచించారు. కార్యక్రమంలో సిఐ గోపాలకృష్ణ, ఎస్ఐ మల్లికార్జునరావు, వార్డు మెంబర్ కమలమ్మ, పీసా సెక్రటరీ కారం మనోజ్ , పోడియం జానీ, వ్యవసాయ సహాయకులు సాయికిరణ్, రైతులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న డిఎస్‌పి వేణుగోపాలరావు

చట్టాలపై విద్యార్థులకు అవగాహన అవసరం

ప్రజాశక్తి- రంపచోడవరం : పాడేరు మహిళా పోలీస్‌స్టేషన్ డిఎస్‌పి వేణుగోపాలరావు ఆధ్వర్యంలో రంపచోడవరం డిగ్రీ కాలేజీలో శుక్రవారం మహిళలు, పిల్లల రక్షణకు సంబంధించి అవగాహన సదస్సు నిర్వహించారు. డిఎస్‌పి మాట్లాడుతూ జిల్లా అంతటా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థినులు, మహిళలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని, మహిళలకు ఆపద సమయంలో ఇది బాగా ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో రంపచోడవరం సిఐ సన్యాసినాయుడు, రంపచోడవరం ఎస్‌ఐవెంకటరావు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వసుధ, కళాశాల సిబ్బంది పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

సచివాలయాల ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి - కొయ్యూరు : కొయ్యూరు మండలం చిట్టెంపాడు గ్రామ సచివాలయాన్ని శుక్రవారం ఎంపిడిఎ బాలమురళికృష్ణ తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. తరువాత డౌనూరు గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం డౌనూరు పిహెచ్‌సిని సందర్శించారు. రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని ఆదేశించారు.



ఎంపిడిఒకు సన్మానం చేస్తున్న సిబ్బంది

అధికారులకు ఘన సన్మానం

ప్రజాశక్తి - మారేడుమిల్లి: మారేడుమిల్లి మండల ఎంపిడిఒగా పనిచేసి ఎపిడిగా పదోన్నతి పొంది బదిలీపై వెళ్లిన పూర్వపు ఎంపిడిఒ తూతిక శ్రీనివాస విశ్వనాథ్, ఆఫీస్ సబార్డినేట్‌గా పనిచేసి అడ్డతీగల మండలం ఎల్లవరం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు రికార్డ్ అసిస్టెంట్ గా వెళ్లిన గూడాల భాస్కర్‌ని మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు శుక్రవారం ఘనంగా సత్కరించారు. గత సంవత్సరం కాలంగా మారేడుమిల్లి మండలంని ప్రగతిలో నిలిపిన ఎంపిడిఒ శ్రీనివాస్ విశ్వనాధుని ఆయన సేవలను అభినందించారు. కార్యక్రమంలో ఎంపిపి సార్ల లలిత కుమారి, సర్పంచ్ కొండా జాకబ్, ఇంచార్జ్ ఎంపిడిఒ రత్నకుమారి, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస్, దివ్య, సత్యనారాయణ, గణపతి, ఎపిఒ మణికుమారి, ఉప సర్పంచ్ బొడ్డేటి వీరబాబు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ కార్యవర్గ ప్రమాణ స్వీకారం


పమాణ స్వీకారం చేస్తున్న లక్ష్మీ, డైరెక్టర్లు

ప్రజాశక్తి- అరకులోయ: స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన ఛైర్మన్, 12 మంది డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్, మరియు ఆర్టీసీ విజయనగరం రీజియన్ ఛైర్మన్ సివేరి దొన్ను దొర, మార్కెట్ కమిటీ కార్యదర్శి సమర్థి జగ్గన్న లు వీరి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా దొన్నుదొర మాట్లాడుతూ, పార్టీని నమ్ముకున్న వారికి పార్టీ ఎప్పుడు ద్రోహం చేయదని, పార్టీ కోసం కష్టపడిన వారికి పదవులు దక్కుతాయని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరు పార్టీ బలోపేతం కోసం పని చేయాలని ఆయన కోరారు.
నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ చైర్మన్ బోరి బోరి లక్ష్మి మాట్లాడుతూ, తాను 1995 నుండి తెలుగుదేశం పార్టీ నమ్ముకుని పనిచేస్తున్నానని అన్నారు. పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు కూడా తాను విడిచిపెట్టలేదన్నారు. తనతో పాటు ఉన్న 12 మంది డైరెక్టర్‌లు అందరూ కలిసి అరకులోయ వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి తమ వంతు కర్తవ్యాన్ని నిర్వర్తిస్తామని ఆమె అన్నారు.

అంగన్‌వాడీ కార్యవర్గం ఎన్నిక


విజేత అధ్యక్షురాలు
కృష్ణవేణి కార్యదర్శి

ప్రజాశక్తి-హుకుంపేట: మండల కేంద్రంలో అంగన్వాడి ప్రాజెక్ట్ కమిటీ కార్యవర్గం శుక్రవారం ఎన్నుకున్నారు అధ్యక్షులుగా విజేత, కార్యదర్శిగా కృష్ణవేణి, గౌరవాధ్యక్షులుగా కొండమ్మ, కోశాధికారిగా వసంత, ట్రెజరీగా రాజేశ్వరి మొత్తం 20 మంది సభ్యులతో నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల పరిశీలకులుగా యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్ హైమావతి వ్యహరించారు.

'బెర్రీ బోరర్'పై అవగాహన


కాఫీ రైతులకు అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

ప్రజాశక్తి-చింతపల్లి : మండలంలోని అంజలి శనివారం పంచాయతీ పరిధిలో కాఫీ పంటకు ఆశించిన బెర్రీ బోరర్ తెగుళు పై రైతులకు అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక లైజాన్ వర్కర్ కిముడు గిరిప్రసాద్, ఫీల్డ్ కన్సల్టెంట్ బాలకృష్ణ మాట్లాడుతూ కాఫీ పంటలో బెర్రీ బోరర్ తెగుళు వల్ల పంట దెబ్బతింటుందని తెలిపారు. ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా తెగులు నివారణ సాధ్యమని, ప్రతి రైతు తమ తోటలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు, కాఫీ రైతులు పాల్గొన్నారు.

ఎపిటిఎఫ్ నిరసన

ప్రజాశక్తి- పాడేరు:- ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు రెండవ రోజు నిరసన కార్యక్రమంలో బాగంగా పాడేరు మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం సాయంత్రం 5 గంటలకు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు 4 డి ఎ లను ప్రకటించాలని,12 వ పి ఆర్ సి కమీషన్ ఏర్పాటు చేసి ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రావుల జగన్ మోహన రావు, ఉపాధ్యక్షులు . శ్యాంసుందర్, మండల అధ్యక్షులు కె. పోతురాజు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

అక్కడి ప్రయాణం.. ప్రాణ సాహసం!

• ఉధృతంగా ప్రవహిస్తున్న గెడ్డలో పీకల్లోతు నీటిలో దినదినగండంగా రాకపోకలు


పీకల్లోతు నీటిలో దిగి, గెడ్డ దాటుతున్న గిరిజనులు

ప్రజాశక్తి అనంతగిరి:ఉప్పొంగి ప్రవహించే గెడ్డలు దాటడం ప్రాణానికి ప్రమాదమని తెలిసిన మరో మార్గం లేక గిరిజనులు పీక లోతులో మునిగి గెడ్డలు దాటుతున్న ఘటన అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలంలో చోటుచేసుకుంది. తుఫాను ప్రభావ కారణంగా ఏకధాటిగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గెడ్డలు వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. మండలంలోని మారుమూల లంగపర్తి పంచాయతీ పరిధి ఒనుకొండ, . నెలపాలెం, బుద్ధగుమ్మి గ్రామాలకు చెందిన గిరిజనులు శుక్రవారం లంగపర్తి మీదుగా జలాశయానికి ప్రవేశించే గెడ్డను ఆ గ్రామాంత గిరిజనులు దాటుకుంటూ కిల్లో మీటర్ల దూరం కొండ కోసం నడుమ మీదుగా మెట్టు వలస మెయిన్ రోడ్డుకు చేరుకుంటారు. అక్కడ నుండి వారి వారి పనుల నిమిత్తం వెళ్తారు .అనంతరం పనులు ముగించుకొని గ్రామాలలో తిరుగు ప్రయాణంలో అదే తిరిగి మొదటికి చేరుతుంది అయినప్పటికీ ఎటు వంటి రోడ్డు ప్రయాణ మార్గాలు లేకపోవడం తో ఆరు గ్రామాలకు పైగా గిరిజనులు నిత్యం అదే ప్రయాణంలో రాకపోకలు నిర్వహిస్తు న్నారు. ఇప్పటికైనా మారుమూల గిరిజన గ్రామాలకు శాశ్వత రోడ్డు సమస్యలు పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

అధికారులు సమయపాలన పాటించాలి


వినతులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్, ఐటిడిఎ పిఒ, సబ్ కలెక్టర్,

ప్రజాశక్తి-పాడేరు టౌన్: ఐటిడిఎలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థకు వినతులు వెల్లువెత్తాయి. జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్, సబ్ కలెక్టర్ శౌర్యమాన్ పటేల్, ఐటిడిఎ పిఒ తిరుమణి శ్రీపూజ, డిఆర్ఒ కె.పద్మలతలతో కలిసి సంయుక్తంగా వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 134 వినతులు స్వీకరించారు. స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత శాఖ అధికారులకు అందించి తగుతగిన పరిష్కరించాలని ఆదేశించారు. కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు సమయపాలన పాటించాలని ఆదేశించారు. అలాగే ఈ విద్యా సంవత్సరంలో 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేలా చర్యలు చేపట్టాలని డిఇఒ, టిడబ్ల్యు డిడిని ఆదేశించారు. వినతులు స్వీకరణ రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించి పలు సూచనలు అందజేశారు. ఐటిడిఎ కార్యాలయ ఆవరణలో ఏపియస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ ఏర్పాటు చేసిన ఆరోగ్య పరీక్ష శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఐటిడిఎ పిఒ తిరుమణి శ్రీపూజ, సబ్ కలెక్టర్ శౌర్యమాన్ పటేల్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

స్వీకరించిన ఫిర్యాదులు కొన్ని..

జికె వీధి మండలం గుణలంకా గ్రామానికి చెందిన బోనంగి నరసింహ పడాల్ తదితరులు తమ గ్రామంలో తారు రోడ్డు, చెక్ డాం మంజూరు చేయాలని దరఖాస్తు అందజేశారు. పాడేరు మండలం డి.గొందురు పంచాయతీ కరకపుట్టు గ్రామానికి చెందిన సర్పంచ్ ధ్రాగసీరు సమస్య గురించి దరఖాస్తు అందజేశారు. చింతపల్లి మండలం పెద్దబరడ గ్రామ పంచాయతీ, పెద్దగెడ్డ, వంగసార గ్రామస్తులు తమ గ్రామాలలో రోడ్డు నిర్మించాలని విన్నవించారు. అరకువ్యాలీ మండలం బస్కీ పంచాయితీ రామరాజు గ్రామానికి చెందిన శెట్టి రామరాజు సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి నివారించేందుకు చర్యలు చేపట్టాల్సిందిగా కోరుతూ దరఖాస్తు అందజేశారు. పిజిఆర్ఎస్ వినతుల స్వీకరణ అనంతరం జాతీయ పశు వ్యాధి నివారణ పథకం పోస్టర్ విడుదల చేసి జిల్లాలో విస్తృత ప్రచారం నిర్వహించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి ఎస్ బిఎస్ నంద, డిఆర్ డిఎ పిడి వి.మురళీ, డిఇఒ పి.బ్రహ్మాజీ, ఐసిడిఎస్ పిఒ యూస్సీ రామ్ పడాల్, డిపిఒ పిఎస్ కుమార్, టిడబ్ల్యు డిడి పిబికె పరిమళ, జిల్లా ఖజానా అధికారి ఆర్ ప్రసాద్ బాబు, ఐటిడిఎ ఎఒ ఎం.హేమలత పాల్గొన్నారు.

లిక్విడ్ గంజాయి తరలిస్తున్న ముగ్గురు అరెస్ట్

ప్రజాశక్తి- డుంబ్రిగుడ: స్థానిక పోలీస్‌స్టేషన్ పరిధిలోని సరిహద్దు చెక్‌పోస్ట్ వద్ద ఎస్ఐ దేవుడు నాయుడు సిబ్బందితో వాహన తనిఖీలలో భాగంగా ఏజెన్సీ ప్రాంతం నుండి వచ్చే వాహనాలను పరిశీలించగా, కొత్తవలస వైపు నుండి రెండు బైక్‌లపై వస్తున్న ముగ్గురు వ్యక్తుల నుంచి రూ.50వేలు విలువైన రెండుకిలోల లిక్విడ్ గంజాయి పట్టుబడింది. పోలీసులు వాహన తనిఖీలు చేస్తుండడాన్ని గమనించిన అనంతగిరి మండలం, డొన్నలవలస గ్రామానికి చెందిన సమరిడి అర్జున్, బాల్లి మామిడి గ్రామానికి చెందిన డుంబరి స్వామి, డుంబ్రిగుడ మండలం సీలంగొండి గ్రామానికి చెందిన డుంబరి జోయో పారిపోవడానికి ప్రయత్నించగా, పోలీసులు వారిని పట్టుకుని తనిఖీ చేయగా హ్యాష్ ఆయిల్ పట్టుబడింది. లిక్విడ్ గంజాయితోపాటు రంఎడు బైక్‌లు, నాలుగు సెల్‌పోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అరకు నుండి విశాఖపట్నం రైల్వే స్టేషన్‌కు తరలిస్తుండగా పట్టుబడినట్లు పోలీసుల విచారణలో స్పష్టమైంది. నిందితులను అరెస్ట్ చేసి కోర్టుకు తరలించారు.

పర్యాటక కేంద్రాల్లో నేటివ్ అరకు కాఫీ


కాఫీని పరిశీలిస్తున్న కలెక్టర్ దినేష్ కుమార్

ప్రజాశక్తి -అరకులోయ: అల్లూరి జిల్లాలోని ప్రతి పర్యాటక కేంద్రంలో నేటివ్ అరకు కాఫీ షాపులను ఏర్పాటు చేస్తున్నట్లు అల్లూరి జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ అన్నారు. శుక్రవారం గిరిజన సంస్కృతిగా మ్యూజియం నేటివ్ అరకు కాఫీ,సెర్ఫ్ భాగస్వామ్యంతో ఏర్పాటు చేసిన కాఫీ షాపును చేసిన ఆర్టీసీ విజయనగరం జోన్ ఛైర్మన్ సియ్యారి దొర, అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్రంలో వంద అరకు నేటివ్ కాఫీ షాపులను ఏర్పాటు చేయాలని నేటి కాఫీ యాజమాన్యానికి ఆదేశించారని, ముఖ్యమంత్రి కోరిక మేరకు మొట్టమొదటి నేటివ్ అరకు కాఫీ అరకు మ్యూజియంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అల్లూరి జిల్లాలోని అన్ని పర్యాటక కేంద్రాల్లో కూడా వీటిని విస్తరించడం ద్వారా గిరిజన యువతకు ఉపాధి కలగడమే కాకుండా అరకు కాఫీ రుచిని ఈ ప్రాంతంలో వచ్చే పర్యాటకులు ఆస్వాదిస్తారని ఆయన అన్నారు. ఇది మిగతా కాఫీలా మాదిరిగా కాకుండా మంచి రుచికరమైన ప్రీమియం కాఫీ అన్నారు. అంతకుముంద కలెక్టర్ దినేష్ కుమార్, ఎమ్మెల్యే మత్స్యలింగం, ఆర్టీసీ ఛైర్మన్ దొన్నుదొర అరకు నేటివ్ కాపీని తాగి అద్భుతంగా ఉందని సంతప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో అరకు నేటి కాఫీ సీఈఓ రామ్ కుమార్, ఎంపీడీవో లవ రాజు, తహశీల్దారు, ఆర్ఐ, పెద్దలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టేది దాసు బాబు మ్యూజియం మేనేజర్లు మురళి, గణపతి పాల్గొన్నారు.

అసంపూర్తి పాఠశాల భవనంపై ఆగ్రహం


పిల్లలకు ప్రశ్నలు అడుగుతున్న ఎంఇఒ గెన్ను

ప్రజాశక్తి -డుంబ్రిగుడ: మండలంలోని కితలంగి పంచాయితీ రంగిసింగిగుడ నాడు నేడు పథకం ద్వారా నిర్మించిన ఎంపీపీ పాఠశాల భవనం పిల్లర్స్ పునాది దశలోనే నిర్మించి వదిలేసి ఉండటంపై స్థానిక మండల ఎంఈఓ 2 గేన్ను ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం పాఠశాలను సందర్శించి విద్యార్థులకు బోధిస్తున్న బోధన తీరుపై, ఆరా తీశారు. నాడు నేడు పాఠశాల భవన నిర్మాణంపై రికార్డులను పరిశీలించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకుని తనిఖీ చేపట్టారు. అప్పటి ఉపాధ్యాయులు నిర్లక్ష్యం చేశారని గ్రామస్తులు తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో ఐఆర్ టి ఏ కిరణ్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వాహన తనిఖీలు

ప్రజాశక్తి-చింతపల్లి : చింతపల్లిలో పోలీసులు శుక్రవారం వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇటీవల కాలంలో బైక్ దొంగతనాలు పెరుగుతున్న నేపథ్యంలో వాహనాల లైసెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ వంటి పత్రాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని, రికార్డులు లేని వాహనాలను సీజ్ చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ప్రజల భద్రత కోసం ప్రతి ఒక్కరూ తమ వాహన పత్రాలను క్రమబద్ధంగా ఉంచుకోవాలని ఎస్సై సూచించారు.

వాలీబాల్ కిట్ పంపిణీ

ప్రజాశక్తి-చింతపల్లి:-యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు చింతపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కిముడు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో చిన్నగడ్డ, కందులగాదె గ్రామాల యువకులకు వాలీబాల్ సామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడల వైపు మరింతగా దృష్టి సారించాలనీ, శారీరక, మానసిక వికాసానికి క్రీడలు దోహదపడతాయని అన్నారు. చిన్నగడ్డ, కందులగాదె గ్రామల యువకులకు వాలీబాల్ కిట్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు రీమల ఆనంద్, పీసా కమిటీ కార్యదర్శి ముత్యం పెద్ద, దూనబోయిన రమణ, ఇమ్మంది గిరి, నల్లల లోవరాజు, గంటా దివానం, మద్దాల వివేక్, వంతల భూరి బాబు తదితరులు పాల్గొన్నారు.

ఐటిడిఎ పిఒగా స్మరణ్‌రాజ్ బాధ్యతల స్వీకరణ


స్మరణరాజ్

ప్రజాశక్తి -రంపచోడవరం : రంపచోడవరం ఐటిడిఎ పిఒగా స్మరణ్‌రాజ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం ఎపిఒ జనరల్ డిఎన్వి రమణ, వివిధ శాఖల అధికారులు సిబ్బంది ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా పిఒ స్మరణ్‌రాజ్ మాట్లాడుతూ ఐటిడిఎ పరిధిలోని ఏడు మండలాల్లో గిరిజన సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన ప్రభుత్వ సంక్షేమపథకాలు, సామాజిక పింఛన్లు ఎప్పటికప్పుడు లబ్ధిదారులకు అందే విధంగా చర్యలు చేపడతామన్నారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మాండయ్య, పిహెచ్ఒ దేవదానం, జిసిసి డివిజనల్ మేనేజర్ జయశ్రీ, ఎడిఎంహెచ్ఒ డాక్టర్ డేవిడ్, డిడి కార్యాలయ సూపరింటెండెంట్ బి.కిషోర్, ఇఇ శ్రీనివాసరావు. డిఎల్‌డిఒ కోటేశ్వరరావు, స్థానిక నాయకులు ఎంపిపి బంధం శ్రీదేవి, జెడ్‌పిటిసి పండా వెంకటలక్ష్మి, మాజీ శాసనసభ్యులు సీతంశెట్టి వెంకటేశ్వరరావు, వైస్ ఎంపిపి కె.బాలకృష్ణ, ఎంపిటిసిలు తుర్రం వెంకటేశ్వరరావు, కుంజం వంశీ, ఉలవల లక్ష్మి, తహశీల్దార్లు సత్యనారాయణ, శ్రీనివాసరావు కలిసారు.

పంచాయతీ భవనాన్ని బాగు చేయరూ..!

ప్రజాశక్తి -కొయ్యూరు: కొయ్యూరు మండలం, మూలపేట పంచాయతీ సర్పంచ్ రావుల వెంకటలక్ష్మి పంచాయతీ భవనం మరమ్మతులు చేయించాలని కోరారు. ప్రస్తుతం ఉన్న పంచాయతీ భవనం కూలిపోయే స్థితిలో ఉందని, భవన విషయమై తీర్మానం చేసి అధికారులు పంపామని కొయ్యూరు మండలంలో ఐదు పంచాయతీ భవనాలు మంజూరైనట్లు మండల ఇంజనీరింగ్ అధికారి తెలిపారని అన్నారు. అందులో మూలపేట పంచాయతీ కూడా ఉందని గ్రామసభ తీర్మానం తీసుకు వెళ్తామన్నా మంజూరైన జాబితాలో మూలపేట పంచాయతీ పేరు లేదని వాపోయారు. ఉన్నతాధికారులు స్పందించి పంచాయతీ భవనం మంజూరు చేయాలని కోరుతున్నారు. కార్యక్రమంలో మూలపేట గ్రామస్తులు పాల్గొన్నారు.

సిసి రోడ్డు పనులు ప్రారంభం


సిసి రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎంపిడిఒ ఇమాన్యుయెల్

ప్రజాశక్తి -జికె వీధి : మండల కేంద్రంలో ఎట్టకేలకు మండల పరిషత్ నిధులతో కమ్యూనిటీ భవనం, సీసీ రోడ్డు పనులు జరగనున్నాయి. నిరుపయోగంగా ఉన్న కమ్యూనిటీహాల్ ఇప్పటికైనా మరమ్మతులకు నోచుకుందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ఇమాన్యుయెల్, ఎస్సై సురేష్, కో ఆప్షన్ మెంబర్ షేక్ దావీద్, వైసిపి మండల నాయకులు, జనసేన నాయకులు పాల్గొన్నారు

బాధ్యతలు చేపట్టిన ఎంపిడిఒకు సన్మానం


ఎంపిడిఒను సన్మానిస్తున్న టిఎన్ఎస్ఎఫ్ నాయకులు

ప్రజాశక్తి- జికెవీధి : మండలంలో కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఎంపిడిఒను టిఎన్ఎస్ఎఫ్ నాయకులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. మండల అభివృద్ధికి టిఎన్ఎస్ఎఫ్ నాయకులు ఎల్లప్పుడు తోడుగా ఉంటారని, తమ వంతు కృషి చేస్తామని టిఎన్ఎస్ఎఫ్ నేతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి ముక్కల కళ్యాణి, జికెవీధి మండల టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు గుంట బుజ్జిబాబు, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి కొర్ర బలరాం, మాజీ జిల్లా టిడిపి కార్యదర్శి ముక్కలు మహేష్, టిఎన్ఎస్ఎఫ్ టిడిపి నాయకులు వండలం బాలయ్య, తెలుగు మహిళ అధ్యక్షురాలు జుర్ర వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి బిల్లులు చెల్లించాలి

సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరావు


మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరరావు

ప్రజాశక్తి -కూనవరం :మండలంలోని శ్రీమార్త శ్రీరాంమూర్తి భవన్ లో మండల కమిటీ సమావేశం నిర్వహించారు. అనంతరం సిపిఎం పూర్వపు జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మొదటి వర్ధంతి సభను ఏర్పాటు చేసారు. సిపిఎం సీనియర్ నాయకులు తలగాని నాగరాజు ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరావు మాట్లాడుతూ 6 నెలలుగా పెండింగ్‌లో ఉన్న ఉపాధి బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీలో పోలవరం వరదల వల్ల పనులు లేక, నిత్యావసర సరుకులు కొనడానికి డబ్బులు లేక ఇబ్బంది పడుతున్నారని అన్నారు. తక్షణమే ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న బిల్లులను చెల్లించాలనీ లేకుంటే సమస్య పరిష్కారం కోసం సిపిఎం తరపున పెద్దఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరికి న్యాయం చేసే విధంగా సిపిఎం పోరాతుందని తెలిపారు. ప్రతి గ్రామంలో హెల్త్ క్యాంపులు నిర్వహించాలన్నారు. మండలంలో ప్రజలందరికీ దోమతెరలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి బాబు బొర్రయ్య, జిల్లా కమిటీ సభ్యులు పాయం సీతారామయ్య, సర్పంచ్ నాగమణి, పాయం సత్యనారాయణ ల్గొన్నారు.

రాజ్‌మా విత్తనాల కోసం రైతుల నిరీక్షణ



రైతుసేవా కేంద్రం వద్ద రైతుల పడిగాపులు

ప్రజాశక్తి-దుంబ్రిగుడ: మండల కేంద్రంలోని రైతు సేవ కేంద్రంలో వ్యవసాయ శాఖ సిబ్బంది సమయపాలన పాటించడం లేదు. దీంతో విత్తనాల కోసం కార్యాలయంకు వచ్చిన గిరి రైతులు వాటికోసం నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ప్రభుత్వం రాజ్యమా విత్తనాలను రైతులకు పంపిణీ చేపడుతుండటంతో వాటిని తీసుకోవడానికి పోతంగి పంచాయతీ గిరి గ్రామాల రైతులు స్థానిక రైతు సేవ కేంద్రంలో ఉదయం 9 గంటలకు వచ్చి వేచి ఉన్నారు. ఆ శాఖ సిబ్బంది 11 గంటలు దాటినా రైతు సేవ కేంద్రానికి రాకపోవడంతో అధికారుల కోసం మధ్యాహ్నం వరకు వేచి ఉన్నారు. ప్రభుత్వం సరఫరా చేసిన రాజ్మా విత్తనాలను సకాలంలో రైతులకు అందించాలని అధికారులు ఆదేశిస్తున్నా ఇక్కడి సిబ్బంది మాత్రం సమయపాలన పాటించకుండా, సకాలంలో పంపిణీ చేయకపోవడం విచారకరమని పలువు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలోని రైతు సేవ కేంద్రంలో పోతంగి పంచాయతీ నుంచి సుమారు 37 గ్రామాలు ఉన్నాయి.
ఆ గ్రామాల గిరి రైతులు అందరూ ఈ సేవ కేంద్రానికి వచ్చి విత్తనాలను తీసుకోవాల్సి ఉంది. ఒకేసారి అన్ని గ్రామాల నుంచి వస్తుండడంతో రద్దీ ఏర్పడుతుంది .దీంతో ఉదయం నుంచి రైతులు విత్తనాలు తీసుకోవడానికి రైతుసేవా కేంద్రానికి వచ్చి వేచి ఉంటున్నారు. విత్తనాలు పంపిణీ చేసే వ్యవసాయ శాఖ సిబ్బంది సమయానికి అందుబాటులో ఉండకపోవడంతో మారుమల గ్రామాల నుంచి వచ్చిన రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తక్షణమే అధికారులు స్పందించి వ్యవసాయ శాఖ సిబ్బంది రైతు సేవ కేంద్రంలో అందుబాటులో ఉంటూ సకాలంలో విత్తనాలు పంపిణి చేసి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని గిరి రైతులు కోరుతున్నారు.

అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



మాట్లాడుతున్న వెంకట్

ప్రజాశక్తి -విఆర్‌పురం: అంగన్‌వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు అనుబంధ సంఘం ఆధ్వర్యంలో విఆర్‌పురం అంగన్‌వాడి ప్రాజెక్టు మహాసభ నిర్వహించారు. ఈ మహాసభకి ఆయా అమ్మాజీ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం కార్యదర్శి ముసుడు రాజేశ్వరి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా వ్యవసాయ శాఖ నుంచి సోయం చిన్నబాబు, పంపు సత్తిబాబు, ప్రజా ప్రతినిధి ఎంపిటిసి పూనం ప్రదీప్ కుమార్, సిఐటియు రంపచోడవరం జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వారికి ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు.కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని, ఖాళీగా ఉన్న సూపర్‌వైజర్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. అంగన్వాడీ యూనియన్ జిల్లా నాయకులు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో అంగన్వాడీ సమస్యల పైన భారీ ఎత్తున పోరాటాలు ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. తదుపరి 21 మందితో కమిటీ ఏర్పాటు చేశారు. ధర్మల రాములమ్మ అధ్యక్షులుగా, సవలం సునీతను కార్యదర్శి, కోశాధికారిగా కనకమహా లక్ష్మిని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు సున్నం రంగమ్మ, నాగమణి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు గ్రీన్ బోర్డు అందజేత

ప్రజాశక్తి -దుంబ్రిగుడ:కంద్రం పంచాయతీ బైలుగూడ ఎంపీపీ పాఠశాలకు స్థానిక పంచాయతీ సర్పంచ్ పురం మండల అధ్యక్షుడు కె హరి శుక్రవారం పంచాయితీ నిధుల నుంచి గ్రీన్ బోర్డును ఉచితంగా బహుకరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, పాఠశాలలో తరగతుల విద్యా బోధనలకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకుగాను గ్రీన్ బోర్డులు అందజేసినట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ జలంధర్, ఉపాధ్యక్షులు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

గండిపోచమ్మ ఆలయ చైర్మన్‌గా శ్రీనివాసరెడ్డి


ఎన్నికైన ట్రస్ట్ కమిటీ సభ్యులతో ఎమ్మెల్యే శిరీషాదేవి

దేవీపట్నం-ప్రజాశక్తి : మండలంలో గొందూరు పంచాయతీలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం గండి పోచమ్మతల్లి ఆలయ చైర్మన్‌గా శ్రీనివాసరెడ్డి శుక్రవారం ప్రమాణస్వీకారం చేశారు. ఎమ్మెల్యే శిరీషదేవి ఆయనతో ప్రమాణం చేయించారు. అనంతరం ట్రస్ట్ కమిటీ సభ్యులను నియమించారు. కె.సత్యనారాయణ, పి.వెంకన్న, యస్.వెంకటేశ్వరావు, యం.సుబ్రహ్మణ్యం, సత్యరామ, యాన్‌బేబీ, పి.భాగ్యలక్ష్మి, పి.పెద్ద సత్యనారా యణ, కె.కల్యాణి, గుడి ఆసామి యస్.బాబుదొర ట్రస్ట్ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసారు. జనరల్ మెంబెర్ ఒకరిని బిజెపికి సభ్యులు గా ఇవ్వనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఎస్టి కమిషన్ సభ్యుడు గొర్లె సునీత, రంపచోడవరం మండల అధ్యక్షులు మోహన్, దేవీపట్నం మండలం కన్వీనర్ మారిశెట్ల వెంకటేశ్వరావు, రాష్ట్ర ఎస్సీ నాయుకులు గోళ్ళ చంటిబాబు పాల్గొన్నారు.

ఉపాధ్యాయున్ని నియమించాలని నిరసన

ప్రజాశక్తి -సీలేరు: జికె వీధి మండలం ధారకొండ పంచాయతీ పెట్రాయిలో పిపిఎస్ పాఠశాలకు ఉపాధ్యాయుని తక్షణమే నియమించా లని విద్యార్థులు శుక్రవారం పాఠశాల ముందు నిరసన వ్యక్తం చేశారు. పాఠశాలలో 40 మంది విద్యార్థులు చదువుతున్నారు. పాఠశాలలో ఉపాధ్యాయులు నియమించకపోవడంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు ఈ విషయమై ఎన్నిసార్లు కోరినప్పటికీ నియమిస్తామని కాలయాపన చేస్తూ నేటికి నియమించలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా స్పందించి ఉపాధ్యాయులను తక్షణమే నియమించాలని కోరుతున్నారు.

'మార్గశిర మాసోత్సవాలకు సిద్ధం కావాలి'

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : మార్గశిర మాసోత్సవాల నిర్వహణకు సిద్ధం కావాలని, ఇప్పటి నుంచే అభివృద్ధి పనులు మొదలు పెట్టి నిర్ణీత సమయానికి పూర్తి చేయాలని కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ ఆదేశించారు. శుక్రవారం ఆకస్మికంగా ఆలయాన్ని తనిఖీచేసి అక్కడ పరిస్థితులను గమనించారు. ధర్మదర్శనం క్యూలైన్లతో పాటు ఇతర క్యూలైన్లను, భక్తుల తాకిడికి అనుగుణంగా ఏర్పాట్లు ఉన్నాయా లేదా అనే అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం అన్నప్రసాదం భోజనశాలను సందర్శించి అక్కడ వినియోగించే సరకులను చూశారు. రికార్డులు తనిఖీ చేశారు. గత పొరపాట్లు పునరావృతం కాకుండా ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలన్నారు. ఇఒ వెంకట రమణ, ఎఇఒలు, ఇతర అధికారులు ఉన్నారు.

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి -విశాఖ కలెక్టరేట్: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ (ఐఆర్ సిఎస్) విశాఖపట్నం బ్రాంచ్ నూతన కార్యవర్గం ఎన్నికలు శుక్రవారం జరిగాయి. అధ్యక్షునిగా ఎం.ఎన్ హరేంధిరప్రసాద్ (జిల్లా కలెక్టర్), ఛైర్మన్‌గా సి. బాలసతీష్, వైస్‌ఛైర్మన్‌గా మురళీకృష్ణ పట్నాయక్, కోశాధికారిగా జి.విప్రసాదరావు, మేనేజింగ్ కమిటీ సభ్యులుగా రహమతుల్లా, డాక్టర్ సిహెచ్ స్వామినాయుడు, ప్రొఫెసర్ నరవ ప్రకాశరావు, జ్యోతి స్వరూప్‌నాయర్, ప్రొఫెసర్ హరనాథరావు, ముషాత్రి ఆల్తాఫ్, శుభోమయ బెనర్జీ,డాక్టర్ జి.వాసవిలత ఎన్నికయ్యారు.